తెలుగు దినపత్రిక

# డైలీ రిపోర్ట్

DAILY REPORT

THE LARGEST TELUGU DAILY NEWS PAPER

ఎడిటర్: బక్క రవీందర్

సంపుటి:1 . సంచిక 179 శుక్రవారం, 07-02-2025

## జగన్ సమక్షంలో పార్టీలో చేరిన శైలజానాథ్..

డైలీ రిపోర్ట్ ఆంధ్రప్రదేశ్ బ్యూరో, ఫిబ్రవరి 07



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు శైలజానాథ్ వైసీపీలో చేరారు. మాజీ సీఎం జగన్ ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కొద్ది రోజులుగా శైలజానాథ్ వైసీపీలో చేరుతున్నారనే ప్రచారం సాగుతోంది. ఈ రోజు అధికారికంగా తన మద్దతు దారులతో కలిసి శైలజానాథ్ వైసీపీలో చేరారు. జగన్ రాజకీయ విధానాలు నచ్చి పార్టీలో చేరానని.. ప్రస్తుత ప్రభుత్వం పైన ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని శైలజానాథ్ చెప్పుకొచ్చారు. మరి కొందరు కాంగ్రెస్ ముఖ్యులు వైసీపీలో చేరుతారని పేర్కొన్నారు.

Hyderabad · Rangareddy · Mahaboob Nagar · Medak · Karimnagar · Warangal · Khammam · Nalgonda. Adilabad. Nizamabad.

# వైఎస్ జగన్ వ్యాఖ్యలకు విజయ సాయి రెడ్డి కౌంటర్

వ్యక్తిగత జీవితంలో కూడా విలువలు, విశ్వసనీయత, క్యారెక్టర్ ఉన్న వాడిని కాబట్టే, ఎవరికి ఎలాంటి ప్రలోభాలకి లొంగలేదు. భయం అనేది నాలో ఏ అణువు అణువు లోను లేదు కాబట్టే రాజ్యసభ పదవిని, పార్టీ పదవుల్ని మరి రాజకీయాలనే వదులుకున్నా.

విజయసాయి రెడ్డి ట్వీట్

డైలీ రిపోర్ట్ ఆంధ్రప్రదేశ్ బ్యూరో, ఫిబ్రవరి 07:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో... రాజకీయాలు రోజురోజుకు మారిపోతున్నాయి. ముఖ్యంగా వైసిపి పార్టీ, అలాగే రాజకీయాలకు దూరమైన విజయసాయిరెడ్డి ఎపిసోడ్ నేపథ్యంలో... రోజుకో న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. త్వరలోనే విజయసాయిరెడ్డి మళ్లీ రాజకీయాల్లోకి వస్తారని జోరుగా ప్రచారం సాగుతున్న సంగతి తెలిసిందే. ఆయనకు గవర్నర్ పదవి కూడా వస్తుందని కొంతమంది ప్రచారం చేస్తున్నారు. అయితే ఇలాంటి నేపథ్యంలో... విజయసాయిరెడ్డి పార్టీ మారడంపై జగన్మోహన్ రెడ్డి స్ట్రాంగ్ కామెంట్స్ చేశారు.వైసీపీలో క్యారెక్టర్ ఉన్న నేతలు మాత్రమే ఉండాలంటూ... బాంబు పేల్చారు వైయస్ జగన్మోహన్ రెడ్డి. క్యారెక్టర్ లేని నేతలే భయపడి బయటికి వెళ్తారని... వేరే పార్టీలోకి జంప్ అవుతారని చురకలు అంటించారు. వైసీపీ పార్టీలో ఉన్నామంటే.... ఎన్ని కేసులు పెట్టినా ఎన్ని ఒత్తిడిలు వచ్చినా కూడా... కాలర్ ఎగురవేసుకొని బతకాలని జగన్మోహన్ రెడ్డి తెలిపారు. కానీ విజయసాయిరెడ్డి మాత్రం అందరిలాగా బయటకు వెళ్లాడని మండిపడ్డారు

